క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



బీఆర్‌ఎస్‌లో చేరుతున్న యువకులు

పెగడపల్లి:మండలంలోని శాలపల్లి గ్రామానికి చెందిన పలువురు బీజేపీ కార్యకర్తలు కరీంనగర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ మేరకు మంత్రి ఈశ్వర్ వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న ఎన్నికల్లో తన గెలుపునకు కృషి చేయాలని సూచించారు. పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. స్థానిక బీఆర్‌ఎస్ నాయకుడు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాలు పంపిణీ



జాతీయ జెండాలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్

కోరుట్ల: పట్టణంలోని 16వ వార్డులో స్థానిక కౌన్సిలర్ బలిజ పద్మ ఆదివారం ఇంటింటికీ జాతీయ జెండాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బలిజ పద్మ మాట్లాడుతూ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఉయ్యాల శేఖర్, పసుల చిన్నయ్య, గోరుమంతుల సత్తయ్య, సామల వేణుగోపాల్,బలిజ శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



పిల్లలను పరీక్షిస్తున్న వైద్యుడు

మెట్‌పల్లి రూరల్: మండలంలోని వేంపేటలో ఆదివారం శ్రీ మాన్య హాస్పిటల్ మెట్‌పల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 70 మందికి పైగా పిల్లలు ఈ శిబిరానికి తరలివచ్చారు. పిల్లల వైద్యుడు మారుతిరెడ్డి పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సీజనల్‌గా వచ్చే రోగాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పిల్లల తల్లితండ్రులకు వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజమల్లయ్య ,రామకృష్ణ, రాజ్‌కుమార్,గణేశ్, జయకృష్ణ, లచ్చయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



విజయ్‌ను సన్మానిస్తున్న సుజీత్‌రావు

మెట్‌పల్లి: బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎన్‌ఎస్‌యూఐ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకుపోవాలని పీసీసీ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్ రావు సూచించారు. ఎన్‌ఎస్‌యూఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన బీర్కుల విజయ్‌ను పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో విద్యారంగం ఎన్నో సమస్యలను ఎదుర్కొంటుందన్నారు. వాటి పరిష్కారం కోసం ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు రుత్త నారాయణ, పాల్కం శివ, గడ్డల భరత్, రాజ్‌కుమార్, సమీర్, రాజేందర్ తదితరులున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

కథలాపూర్: మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన మ్యాదరి లత కు రూ.60 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరు కాగా, ఆదివారం మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ఆమెకు అందించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చుక్క దేవరాజం, నాయకులు పాల్గొన్నారు.

చిత్ర కథ

ప్రమాదకరంగా రహదారులు..



మేడిపెల్లి శివారులో రోడ్డుపై ప్రమాదకరంగా గొయ్యి

కథలాపూర్: మేడిపెల్లి మండలకేంద్రం నుంచి కొండాపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డులో కల్వర్టు వద్ద రోడ్డు కుంగిపోయింది. రోడ్డు మధ్యలో గొయ్యి ప్రమాదకరంగా మారిందని గ్రామస్తులు తెలిపారు. వాహనాలపై వెళ్లేవారు ప్రమాదానికి గురవుతున్నారన్నారు. అధికారులు చొరవ చూపి గొయ్యి వద్ద వెంటనే మరమ్మతులు చేయించాలని రెండు గ్రామాల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

- కథలాపూర్



ఇటీవల కురిసిన వర్షాలకు కొడిమ్యాల మండలం చిలుకవాగు సమీపంలో రోడ్డు తెగిపోయి ప్రమాదకరంగా మారింది. ఈ దారి గుండా స్థానిక ప్రజలతో పాటు వేములవాడ, కొండగట్టుకు భక్తులు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రోడ్డు దగ్గరికి వచ్చే వరకు కనబడకుండా ఉంది. రాత్రి సమయాల్లో ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలున్నాయి వెంటనే సంబంధిత శాఖ అధికారులు ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

- కొండగట్టు

వారం రోజులుగా వృథాగా తాగునీరు



వృథాగా పోతున్న నీరు

మెట్‌పల్లి: ఇది పట్టణంలోని ఎస్సారెస్పీ కెనాల్ వద్ద జాతీయ రహదారి పక్కన ఉన్న పైపులైన్ నుంచి వృథాగా పోతున్న మంచినీరు. ఇక్కడ లీకేజీ ఏర్పడడంతో వారం రోజుల నుంచి ఇలా నీరు వృథాగా పోతోంది. అయినా సంబంధిత అధికారులు మరమ్మతులు చేపట్టక నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండడం విమర్శలకు తావిస్తోంది.

డాక్టర్లు లేని వైద్యశాల

- వైద్య సేవలకు ఫార్మసిస్ట్‌లే దిక్కు
- 18 మంది గానూ ఇద్దరే రెగ్యులర్ ఏఎన్‌ఎంలు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బంది పడుతున్న ప్రజలు



ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



ఇబ్రహీంపట్నం పీహెచ్‌సీలో రోగులకు మందులు అందిస్తున్న ఫార్మసిస్ట్

ఇబ్రహీంపట్నం : గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో 24 గంటలు వైద్యులు వైద్య సేవలు అందించాల్సి ఉండగా డాక్టర్లు లేకపోవడంతో రోగులకు వైద్య సేవలు అందించేవారే కరువయ్యారు. ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో 24 గంటల పాటు ఇద్దరు డాక్టర్లు వైద్య సేవలు అందించాల్సి ఉంది. కానీ ఇద్దరు డాక్టర్లు లేకపోవడంతో రోగులు నానా అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. వైద్యాధికారిగా శ్రీజ కాంట్రాక్ట్ పద్ధతిపై 5 నెలల పాటు సేవలు అందించి ఇటీవల తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. మరోక వైద్యాధికారి పోస్టు ఖాళీగా ఉంది. ఉన్న ఒక్క వైద్యాధికారి రాజీనామా చేయడంతో నెల రోజుల నుంచి డాక్టర్లు లేక ఫార్మాసిస్ట్‌లే రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రతి రోజూ ఆరోగ్య కేంద్రానికి 100 నుంచి 120 వరకు ఔట్ పేషెంట్లు వస్తున్నారు. రోగులకు ఫార్మసిస్ట్ ఉదయ్‌ప్రసాద్, స్టాఫ్‌నర్సు రాజేందర్ రోగులను పరిక్షీంచి మందులు అందజేస్తున్నారు. మండలంలోని 17 గ్రామాలకు గాను ఈ ఆరోగ్యకేంద్రం క్రింద 10 హెల్త్ సబ్ సెంటర్లు నడుస్తున్నాయి. ఇటీవల సెకండ్ ఏఎన్‌ఎంలు సమ్మెకు దిగడంతో హెల్త్ సబ్‌సెంటర్లలో రోగులకు వైద్య సేవలు కరువయ్యాయి. 18 మంది ఏఎన్‌ఎంలకు గాను ఇబ్రహీంపట్నం, ఎర్దండి గ్రామాల్లో మాత్రమే రెగ్యులర్ ఏఎన్‌ఎంలు ఉండగా మిగతా 16 మంది సెకండ్ ఏఎన్‌ఎంలు కాంట్రాక్ట్ పద్ధతిపై పనిచేస్తున్నారు. వీరు ఇటీవల రెగ్యులర్ చేయాలని కోరుతూ సమ్మె చేస్తున్నారు. దీంతో హెల్త్ సబ్‌సెంటర్ల పరిధిలోని రోగులకు వైద్య సేవలు అందడం లేదు. వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారులను నియమించి వైద్య సేవలు అందించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

త్వరలో నియమిస్తాం



ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్య సిబ్బంది లేని విషయం మా దృష్టికి వచ్చింది. త్వరలోనే కాంట్రాక్ట్ పద్ధతిపై వైద్యాధికారిని నియమించి ఆస్పత్రిలో వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తాం. - డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్యాధికారి

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే సంజయ్ కుమార్



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

జగిత్యాలరూరల్: మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్, పొలాస మత్స్యపారిశ్రామిక సంఘం సభ్యులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చల్‌గల్‌లోని చిన్నచెరువు, తిరుమల కుంట ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువు కట్టలు దెబ్బతిన్నాయని, వాటి మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే పొలాస గ్రామంలో మత్స్య సహకార సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరగా, వారికి రూ.2 లక్షలు నిధుల మంజూరుకు హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో ఎఫ్‌సీఎస్ చైర్మన్ గుమ్ముల అంజయ్య, అర్బన్ మండల రైతు బంధు కన్వీనర్ జుంబర్తి శంకర్, నాయకులు ఏళ్ల రవీందర్, బింగి నర్సయ్య, రమేశ్, రాజేశం, మురళి, గంగాధర్, దీపక్ పాల్గొన్నారు.

టీఆర్ నగర్ అభివృద్ధికి ప్రత్యేక కృషి

జగిత్యాల: టీఆర్‌నగర్ అభివృద్ధి శరవేగంగా సాగుతోందని, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి డబుల్‌బెడ్ రూం ఇళ్ల విషయంలో మాట్లాడే నైతిక హక్కు లేదని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం టీఆర్‌నగర్‌లో ఆయన పర్యటించి మాట్లాడారు. పేదలు అత్యధికంగా నివసిస్తున్న టీఆర్‌నగర్ అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ హయాంలో ఇళ్ల పట్టాలను పేదలకు అందించారని తెలిపారు. జీవో 58 కింద ముఖ్యమంత్రి చొరవతో 58 మందికి ఇటీవల పట్టాల పంపిణీ చేసినట్లు తెలిపారు. 47వార్డులో రూ. 2.04 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను చేశామన్నారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

ప్రతి గ్రామంలో 30 మంది పేదలకు గృహలక్ష్మి

- వేములవాడ ఎమ్మెల్యే రమేశ్ బాబు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

కథలాపూర్: వేములవాడ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో 30 మంది అర్హులైన పేదలకు గృహలక్ష్మి పథకంలో ఇళ్లు అందిస్తామని ఎమ్మెల్యే రమేశ్‌బాబు అన్నారు. ఆదివారం మేడిపెల్లి మండలకేంద్రంలో మేడిపెల్లి, భీమారం మండలాలకు చెందిన బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో విడత దళితబంధు పథకంలో నియోజకవర్గానికి 1,100 యూనిట్లు కేటాయించారన్నారు. కులసంఘాల భవనాలకు నిధులు మంజూరు చేయాలని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఎన్నికల వేళ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ హరిచరణ్‌రావు, పార్టీ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వంగ వెంకటేశం, నాయకులు అంకం సాగర్, అభిలాశ్, శ్రీపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీలకు రాజకీయ పార్టీలు ప్రాధాన్యత కల్పించాలి



యుద్ధభేరీ సభకు తరలివెళ్తున్న పద్మశాలీలు

మల్లాపూర్: రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు పద్మశాలీలకు ప్రాధాన్యత ఇవ్వాలని పద్మశాలీ సంఘం రాష్ట్ర నాయకుడు సిరిపురం రవీందర్ అన్నారు. ఆదివారం మల్లాపూర్ మండలం నుంచి చలో కోరుట్ల రాజ్యాధికార సాధన యుద్ధభేరి సన్నాహక సభకు పద్మశాలీలు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీలు ఐక్యంగా ఉంటూ రాజకీయంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రుద్ర రాంప్రసాద్, పద్మశాలీ మండల అధ్యక్షుడు అయ్యోరి దశరథం, ప్రధాన కార్యదర్శి పెంబి మహేందర్, నాయకులు మోర సతీశ్, మార్గం రాజేశ్వర్, సాంబారి శంకర్, లక్ష్మీరాజం, తోట రాజం, పోతు గోపి, మహేశ్ చెన్న నర్సయ్య పాల్గొన్నారు.

యుద్ధభేరికి తరలిన పద్మశాలీలు



ధర్మపురి నుంచి బయలుదేరుతున్న నాయకులు

ధర్మపురి: పద్మశాలీలు తమ హక్కుల సాధన కోసం ఏర్పాటు చేసిన యద్ధభేరి సభకు భారీగా తరలివెళ్లారు. కోరుట్ల పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఈ సభకు ధర్మపురితో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పద్మశాలీలు భారీగా తరలివెళ్లారు.కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన పద్మశాలీలు పాల్గొన్నారు.

గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ నియామకం

మెట్‌పల్లి: సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా కార్యవర్గంను రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెర్లపల్లి రాజేశ్వర్ గౌడ్ నియమించారు. ఉపాధ్యక్షుడిగా కట్ట నర్సాగౌడ్, ప్రధాన కార్యదర్శులుగా మరిపెల్లి నారాయణ, నాయిని శ్రీనివాస్‌ను నియమించారు. వారికి ఆదివారం నియామక పత్రాలను రాజేశ్వర్ గౌడ్ అందజేశారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. నేరేళ్ల సుభాష్‌గౌడ్ తదితరులున్నారు.

మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా ముదాం మల్లేశం



మల్లేశం

మల్యాల: మున్నూరుకాపు సంఘం మల్యాల పట్టణ అధ్యక్షుడిగా ముదాం మల్లేశం ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక మున్నూరుకాపు సంఘ భవనంలో నిర్వహించిన ఎన్నికల్లో 333 మంది ఓటు హక్కు వినియోగించుకోగా, మల్లేశం 197 ఓట్లు సాధించగా, గడ్డం సృజన్ 135 కోట్లు సాధించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా గెలుపొందిన మల్లేశంను పలువురు అభినందించారు.

ఏఐటీయూసీ కన్వీనర్‌గా సురేశ్

పెగడపల్లి: ఏఐటీయూసీ పెగడపల్లి మండల కన్వీనర్‌గా మండలంలోని వెంగళాయిపేట గ్రామానికి చెందిన రాచర్ల సురేశ్ నియామకమయ్యారు. మండల కేంద్రానికి చెందిన శనిగరపు ప్రవీణ్‌కుమార్‌ను సహాయ కార్యదర్శిగా నియమించినట్లు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు భూమేశ్వర్ తెలిపారు.

అభివృద్ధి పథంలో గాయత్రి బ్యాంకు



చెక్కు అందజేస్తున్న బ్యాంకు అధికారులు

జగిత్యాల: రూ. 2338 కోట్ల వ్యాపార లక్ష్యంతో అభివృద్ధి పథంలో గాయత్రి బ్యాంకు ఉందని బ్యాంక్ చైర్మన్ ముత్యాల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం బ్యాంక్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ 30 శాఖలతో విస్తరించి ఉన్న బ్యాంకు 23 ఏళ్లలో 7.02 లక్షల మంది వినియోగదారులను కలిగి ఉందని పేర్కొన్నారు. బ్యాంకులో ఆధార్ అనుసంధాన చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు. దీంతో పాటు యూపీఏ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. త్వరలో మరో 6 బ్రాంచులను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. అనంతరం బాధిత కుటుంబాలకు మంజూరైన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో బ్యాంకు సీఈవో వనమాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న యాదగిరి

కొండగట్టు: కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామానికి చెందిన అక్కపెల్లి సందీప్ రెండు మూత్రపిండాలు పాడై కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న చొప్పదండి నియోజకవర్గ బీఆర్‌ఎస్ నాయకుడు బండపెల్లి యాదగిరి ఆదివారం ఆస్పత్రికి వెళ్లి రూ.10 వేల ఆర్థికసాయం అందించారు.

సింగపూర్‌లో రక్తదానం

కొండగట్టు: సింగపూర్ తెలంగాణ సమాజం ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఆదివారం సింగపూర్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. కొడిమ్యాల మండలంతో పాటు ఇతర ప్రాంతాల తెలుగువారు రక్తదానం చేశారు. కార్యక్రమంలో అర్జున్‌రావు, సమ్మయ్య మహేశ్, చంద్రమౌళి జితేందర్‌రెడ్డి జనార్దన్ రావు, బైరి రవి, పెద్ది చంద్రశేఖర్ రెడ్డి, నల్ల వేణు కిరణ్, మధుకర్ రెడ్డి, కోటేశ్వరరావు లక్ష్మన్ సతీశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత బియ్యంపై కేంద్ర ప్రభుత్వ ప్రచారం



సారంగాపూర్: ప్రభుత్వం పేదలదకు అందిస్తున్న ఉచిత బియ్యంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మే ఇస్తున్నాం అంటే మేము పేదలకు అందిస్తున్నామని ప్రచారం చేసుకుంటున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రచారాన్ని ఓ అడుగు ముందుకు వేసింది. గతంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ రేషన్ దుకాణాల వద్ద ప్రధాన మంత్రి మోదీ చిత్రపటం ఉండాలని తెలంగాణలో పర్యటనలో పేర్కొన్నారు. దీనిలో భాగంగా కేంద్రం ప్రతి పేద కుటుంబానికి ఇచ్చే బియ్యం పరిణామంపై కేంద్రం ఎంత ఖర్చు చేస్తుంది, రాష్ట్రం ఎంత ఖర్చు చేస్తుందన్న విషయంపై రేషన్ దుకాణాల్లో ఈ-పాస్ విధానంలో బియ్యం అందిస్తుండగా, కుటుంబ సభ్యుల్లోని ఒక లబ్ధిదారుడు యంత్రంపై తన వేలి ముద్ర ఇవ్వగానే రేషన్ దుకాణంలో బియ్యం పరిమాణం రశీదు వస్తుంది. ఈ రశీదులో గతంలో కంటె భిన్నంగా పూర్తి వివరాలను లబ్ధిదారుడికి అందేలా పొందుపరిచారు. రశీదుపైప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన.. తెలంగాణ రాష్ట్రం, లబ్ధిదారుడి పేరు, కుటుంబ సభ్యుల సంఖ్య, రేషన్ షాప్ నెం తదితర అంశాలతో పాటు, కుటుంబంలో సభ్యులు కేంద్ర,రాష్ట్ర కేటాయింపులు, ఇస్తున్న సబ్సిడీలతో కూడిన వివరాలను రశీదులో పొందుపరిచారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

రాయికల్: బీసీ కుల వృత్తుల వారికి లక్ష సహాయం పంపిణీలో పార్టీ కార్యకర్తలకు మంజూరు చేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆదివారం మండలంలోని ఇటిక్యాలలో బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. గ్రామ శాఖ అధ్యక్షుడు రొట్టె శ్రీధర్, నాయకులు రవి, ప్రభాకర్,సత్తయ్య, లక్పతిరెడ్డి, రమేశ్, అర్జున్, ప్రశాంత్ ,రవి తదితరులు పాల్గొన్నారు.